# లోతట్టు ప్రాంతాల్లో సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సుడిగాలి పర్యటన

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు**

**మత్స్యకారులు చేపల వేటకు, రైతులు, రైతు కూలీలు పొలం ప నులకు వాగులు,వంకలు దాటొద్దు**

**భారీ వర్షాల నేపథ్యంలో సహా యం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368**





**ప్రజా దీవెన, సూర్యాపేట:** గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తు న్న భారీ వర్షాల కారణంగా వాగు లు, వంకలు పొంగిపొర్లడం ,లో లెవె ల్ కాజ్ వే లు బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహిస్తుండడం వంటి సంఘటన ల దృష్ట్యా జిల్లా కలెక్టర్ తేజస్ నం ద లాల్ పవార్ బుధవారం సూర్యా పేట జిల్లాలోని పలు మండలాల లో సుడిగాలి పర్యటన చేశారు. చింతలపాలెం మండలం దొండ పాడు-జగ్గయ్యపేట రహదారిపై బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు. అంతేగాక బైపాస్ రోడ్డు బ్రిడ్జి పై ఎర్రవాగు నీటి ప్రవా హాన్ని పరిశీలించారు. ఎర్రవాగు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్నం దున ప్రజలు ఎర్ర వాగు వద్దకు వెళ్ల కుండా చూడాల్సిందిగా అధికారుల ను ఆదేశించారు. అధికారులు అక్క డే మకాం వేసి అప్రమత్తంగా ఉం టూ ప్రజలను అప్రమత్తం చేయా లని ఆదేశాలు జారీ చేశారు. బుధ వారం రాత్రి తిరిగి వర్షం వస్తే సహా యక చర్యలు అందించాలని చెప్పా రు. భారీ వర్షాల కారణంగా ఎవరు ఇబ్బంది పడకుండా చర్యలు తీసు కోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోదాడ-రేవూరు రోడ్డు మార్గంలో కందిబండ రోడ్డు వద్ద బ్రిడ్జిని పరిశీలించారు. కందిబండ రెడ్ల చెరువు నీరు పొంగి ప్రవహిస్తూ రోడ్డుమీదికి రాకుండా బ్రిడ్జి వద్ద నీరు ఆగకుండా నీటిని ఇతర మార్గం ద్వారా బయటికి వెళ్లేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. మఠంపల్లి-రఘునాథపాలెం రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో రఘునాథపల్లి మోడల్ పాఠశాల విద్యార్థులు వాగుపై నీరు పొంగి ప్రవహిస్తున్న సందర్భంగా విద్యార్థులు దాటలేకపోవడానికి గమనించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులను తన వాహనంలో ఎక్కించుకొని రఘునాథపల్లి వరకు తీసుకువెళ్లి వారిని పాఠశాలలో క్షేమంగా వదిలిపెట్టారు. అంతరికాక పాఠశాల అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి వారిని బస్సుల ద్వారా సురక్షితంగా వారి ఇళ్లల్లో దించాలని అధికారులను ఆదేశించారు.మఠంపల్లి మండలం చౌటపల్లిలో మేళ్లచెరువు వెళ్లే రోడ్డు బ్రిడ్జి పై చెరువు నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ ప్రజలను బ్రిడ్జిపై వె ళ్లేందుకు అనుమతించకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాలకీడు మండలం రాఘవాపురం మగడుపాడు తాండ మధ్యలో ఉ న్న వేములూరు వాగు బ్రిడ్జి, నర్లెం గూడెం, గుండెబోయిన గూడెం వద్ద అలుగును, జానపాడు కల్మెట్ తం డా మధ్య బ్రిడ్జిలను పరిశీలించారు. వాహనదారులు బ్రిడ్జి పైనుండి రాక పోకలు సాగించకుండా పోలీస్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎవరికైనా ఇబ్బందులు ఏర్పడిన, ఏదైనా స హాయం కావాలన్నా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన కంట్రోల్ రూమ్ లోని టోల్ ఫ్రీ నెంబర్ 6281492368 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించా లని చెప్పారు. ప్రత్యేకించి మత్స్య కారులు చేపల వేటకు వెళ్లవద్దని, రైతులు, రైతు కూలీలు వాగులు, వంకలను దాటి పొలం పనులకు వెళ్లకూడదని ,అలాగే యువత ఈత కొట్టేందుకు పరిసర ప్రాంతాల లోని వాగులు ,వంకలు నది పరివాహక ప్రాంతాలు,లో త ట్టు ప్రాంత లలోకి దిగవద్దని ఆయన విజ్ఞప్తి చే శారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, తహసి ల్దార్ సు రేందర్ రెడ్డి, మంగరాథోడ్ ,కమ లాకర్, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి , లక్ష్మి తదితరులు ఉన్నారు.

### నేడు జిల్లాలోని పాఠశాలలకు సెలవు.....

భారీ వర్షాల నేప థ్యంలో ఈ నెల 14 న సూర్యాపేట జిల్లావ్యాప్తంగా పాఠశాలలకు సెల వు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం కూడా జిల్లాలో భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ,అందువల్ల జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు గురువారం పాఠశాలలకు సెలవు పాటించాలని ఆయన ఆదేశించారు. ఒకవేళ అలా కాదని ఎవరైనా యాజమాన్యాలు పాఠశాలలు నడిపించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్పొరేట్ సంస్థల లూటీ

**కార్మిక చట్టాలను కాపాడుకుందాం**

**సిఐటియు, రైతు , వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు**



**ప్రజా దీవెన, భువనగిరి :** నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోసుకుతింటే నేడు మన ఇండియాలోని కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను దోసుకతింటున్నాయని ఈ దోపిడికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని , కార్మిక చట్టాలను కాపాడుకునేం దుకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశం, తెలంగాణ రైస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

మోడీ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పోరేటును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అమెరికా టారిఫ్ లతో బెదిరించి మన వ్యవసాయ రంగంన్ని నాశనం చేయడం కోసం సిద్ధమయ్యారని విమర్శించారు. భూములు, ఆహార భద్రత, వనరులు, అడవులు , ఉత్పత్తులు చివరికి రాజ్యాంగ స్ఫూర్తి కూడా కంపెనీల చేతుల్లోకి వెళ్తాయని అన్నారు. నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీని నేటి మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు పోషిస్తున్నయని అన్నారు. ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించామని నేడు అదే స్ఫూర్తితో మన కార్పొరేట్ సంస్థల దోపిడిని, అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఓడించి దేశాన్ని కాపాడు కోవాలని, గ్రామలను, ప్రజలను రక్షించు కోవాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, ఐద్వా భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి ప్రజాసంఘాల నాయకులు యండి. బాబు, వూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, రవి, పొట్ట సునీత తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సౌకర్యాలతో శ్రీవిఎన్‌బి హాస్పిటల్ ప్రారంభం



**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** జిల్లా కేంద్రంలోని సావర్కర్ నగర్ లో అత్యాధునిక సౌకర్యాలతో శ్రీ వి ఎన్ బి హాస్పిటల్ ప్రారంభం డాక్టర్ ఎల్ రాజిరెడ్డి సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ ప్రారం భో త్సవ కార్యక్రమంలో మత్తు డాక్టర్ ఎం వేణు, డాక్టర్ సిహెచ్ శరత్ బా బు, సీనియర్ జనరల్ మెడిసిన్, నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం పాల్గొన్నారు.

శ్రీ వి ఎన్ బి హాస్పిటల్ ను ప్రా రంభించిన అనంతరం డాక్టర్ ఎల్ రాజిరెడ్డి మాట్లాడుతూ రామగిరి సావర్కర్ నగర్ లో అత్యాధునిక సౌకర్యాలతో హాస్పిటల్ ప్రారంభం కావడం అభినందనీయమని, అ త్యధిక సౌకర్యాలు నూతన హాస్పి టల్ లో ఉన్నాయని, అనుభవజ్ఞు లైన డాక్టర్లు హాస్పిటల్లో అందుబా టులో ఉన్నారని , ఈ హాస్పిటల్ పేదలు మధ్యతరగతి వారికి త క్కువ ఖర్చుతో ఆధునిక టెక్నాల జీతో , ముందస్తు టెక్నాలజీతో ప్ర జలకు సేవలు అందుకునే అవకా శం ఉందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవా లని కోరారు.డాక్టర్ ఎం నాగేంద్రబాబు విజయ శ్రీ దంపతులు హాస్పిటల్ ఏర్పాటు చేయడం వారి సేవా భా వానికి ఎప్పుడూ గుర్తుగా ఉంటుం దని , ఈ హాస్పిటల్ ద్వారా ప్రజల కు అన్ని రకాల సేవలు అందించా లని యాజమాన్యానికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమం సం దర్భంగా నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పా ల్గొని రిబ్బన్ కట్ చేసి మాట్లా డుతూ నల్లగొండ పట్టణంలో అ త్యంత ఆధునిక సౌకర్యాలతో, అ న్ని రకాల జబ్బులకు అనుభవ జ్ఞులైన డాక్టర్లచే అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆధునిక టెక్నాలజీ తో ల్యాబ్ సౌకర్యం, ఎక్స్రే, ఆపరేషన్లు, తక్కువ ఖర్చుతో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం హాస్పిటల్లో సేవలు అందుబాటులో ఉండడం అభినం దనీయమన్నారు. నల్లగొండ జిల్లా లోని ఆరు శాసనసభ నియోజకవ ర్గాల నుండి ఆస్పత్రికి వచ్చి వైద్య ఆరోగ్య సేవలు పొందాలని పిలు పునిచ్చారు.జనరల్ మెడిసిన్ సీ నియర్ డాక్టర్ సిహెచ్ శరత్ బాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పా ల్గొని నూతన హాస్పిటల్ ప్రారంభించిన యాజమాన్యానికి ధన్య వాదాలు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమలో టీయూడ బ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, అడ్వర్టైజ్మెంట్ మే నేజర్ లింగయ్య, ఎలక్ట్రానిక్ మీడి యా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాల్వది జాన య్య, శ్రీ పిఎన్ బి ని ర్వాహకుల బంధుమి త్రులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాంకు నిరుద్యోగుల ఉసురు తగిలింది

**తన పదవి కోసం నిరుద్యోగులను ముంచిన కోదండరాం**

**ఇప్పటికైనా కోదండరాం నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలి**

**ఎమ్మెల్సీగా విమానం ఎక్కి మాజీ ఎమ్మెల్సీగా విమానం దిగనున్న కోదండరాం**

**తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నిరుద్యోగుల ఉసురు తగిలే కోదండరాం, అమీర్ ఖాన్‌ల ఎమ్మెల్సీ పదవులు పోయాయని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. గవర్నర్ కోటా ద్వారా కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకం చెల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రావణ్, సత్యనారాయణ పేర్లను ఎమ్మెల్సీ పదవులకు ప్రతిపాదించగా అప్పటి గవర్నర్ వాటిని అన్యాయంగా తిరస్కరించారన్నారు. గవర్నర్ అధికారాలను వాడుకోని కేంద్రం కావాలనే బీఆర్ఎస్ గవర్నర్ కోటాలో ప్రతిపాదించిన దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణల అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రతిపాదిత నియామకాలు పెండింగ్ లో ఉండగానే కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించింది.. వారి శాసన మండలి సభ్యత్వాలు రద్దు చేస్తూ ఈరోజు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బీజేపీకి చెంపపెట్టన్నారు. వేలాది నిరుద్యోగులు ఉద్యోగాల పోరాడుతుంటే, వారి కష్టానికి బదులు కుర్చీల కోసం లాబీయింగ్ చేసిన కోదండరాంను దేవుడే న్యాయస్థానం రూపంలో శిక్షించాడని చెప్పారు. నిరుద్యోగులకు న్యాయం చేస్తానని హామీలు ఇచ్చి చివరికి అధికార పదవుల కోసం నిరుద్యోగులను బలిపీఠం ఎక్కించడం సిగ్గుచేటన్నారు. నెల రోజుల అమెరికా పర్యటనకు పోయిన కోదండరాం ఎమ్మెల్సీ విమానం ఎక్కి మాజీ ఎమ్మెల్సీగా విమానం దిగుతున్న చరిత్ర ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల గళం ఎప్పటికీ ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత లేని నియామకాలకు వ్యతిరేకంగా నిరుద్యోగుల పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. నిరుద్యోగుల ఆశలు వమ్ము చేస్తే, పదవులు తాత్కాలికమే అన్న దానికి సుప్రీంకోర్టు తీర్పు ఉదాహరణగా ఇది నిలుస్తుందన్నారు. ఇప్పటికైనా కోదండరాం నిరుద్యోగుల దగ్గరకు వచ్చి చేసిన తప్పుకు క్షమాపణలు చెప్పాలని డియాండ్ చేశారు.

# యాదాద్రి డీ.సీ.ఈ.బీ ఎగ్జామ్ ఫీజులు తగ్గించాలి



**ప్రజా దీవెన, యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఈబి నల్లగొండ జిల్లాతో పోల్చినప్పుడు ఎక్కువగా ఉన్నాయని ఫీజులు తగ్గించాలని కోరుతూ బీ సాట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం బుధవారం డీఈఓ ను కలిసి వినతి పత్రం సమర్పించింది. ఈ విషయం గూర్చి మన ఫీజు కూడా తగ్గించగలరని B-SMAT యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున వినతి పత్రం ఇవ్వడానికి డీఈఓ ఆఫీస్ కి వెళ్లడం జరిగింది. అక్కడ AD ప్రశాంత్ రెడ్డి ని కలిసి ఈ విషయం గూర్చి చర్చించి ఫీజు తగ్గించవలసిందిగా కోరడం జరిగింది . ఈ సందర్భంలో రాష్ట్ర B-SMAT వర్కింగ్ ప్రెసిడెంట్ లిపగిడాల జలంధర్ రెడ్డి గారు, మరియు యాదాద్రి జిల్లా B-SMAT అధ్యక్షులు మిరియాల దుర్గాప్రసాద్ సెక్రెటరీ చిట్టి బాబు మరియు ట్రెజరర్ ప్రభాకర్ రెడ్డి మరియు రవీందర్ ప్రేమ్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# రాహుల్ అరెస్టు దారుణం : యూసుఫ్ జానీ



**ప్రజా దీవెన, నకిరేకల్ :** 2024 లోకసభ ఎన్నికల్లో ఓట్ల గోల్మాల్ జరిగిందని దీనిపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రస్తుత ఎంపీ ఎలక్షన్ కమిషన్ నీ ప్రశ్నించగా అక్రమ అరెస్టు చేయటం దారుణం హేయమైన చర్య అని టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ అన్నారు ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం నేరమైందని ప్రశ్నిస్తే కేసులు అడిగితే అరెస్టులు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు అలాగే బీహార్లో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై కూడా అనుమానాలు ఉన్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు తప్పు చేయనప్పుడు ఎలక్షన్ కమిషన్ ఎందుకు భయపడుతుందని అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును దొంగ ఓట్లతో మారుస్తూ గద్దెనెక్కుతున్న బిజెపి పార్టీని గద్దె దింపడమే లక్ష్యంగా లక్ష్యంగా ప్రతి ఒక్క భారత పౌరుడు కాంగ్రెస్ కార్యకర్తలు పాటుపడాలి ప్రశ్నించాలి అని కోరారు కొత్త ఓటర్ల కోసమే ఫామ్ సిక్స్ ని ఉపయోగిస్తారు కానీ తొలిసారి ఓటర్ కానీ వృద్ధుల కోసం కూడా పదే పదే ఫామ్ సిక్స్ ను వాడుతున్నారని రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చారు అని వారన్నారు.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**



**ప్రజా దీవెన, నాగార్జునసాగర్ :** నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

